17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 15 జులై 2024 పేజీలు 8

## చంపాపేట్ డివిజన్‌లో
# ప్రజా కృతజ్ఞత సభ

**హాజరైన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నాపై విశ్వాసం ఉంచి నన్ను గెలిపించిన చంపాపేట్ డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ చౌరస్తా శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ లో చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులుగా ఘనవిజయం సాధించిన ఈటల రాజేందర్ ని కాలనీ వాసులు డివిజన్ నాయకులు ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఎల్బీనగర్ బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ , మాజీ జాతీయ బిసి సభ్యులు ఆచారి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి , డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలమండి డివిజన్‌లో
# అక్రమ నిర్మాణాలు

**ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో గత నెల రోజులుగా అక్రమ నిర్మాణాలపైన స్థానికుల ఫిర్యాదుల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగిస్తూ ఉన్న నిర్మాణదారులు మాత్రం ఏదో ఒకరూపంగా మళ్లీ అటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అలాగే మేడుబావిలో కూడా పాత నిర్మాణంపైనే ఎటువంటి

మిగతా 2లో



# గోల్కొండ కోటలో జనసంద్రం

**శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలకు భారీగా తరలివచ్చిన భక్తులు**

- భక్తులతో కిక్కిరిసిపోయిన గోల్కొండ కోట పరిసర ప్రాంగణాలు
- వర్షాన్నికూడ లేక్క చేయకుండా అమ్మవారికి బోనాలను సమర్పించిన భక్తులు





వివరాలు 2లో

## సుందర వనంగా
# రేగులకుంట చెరువు

**చెరువు కట్టపై మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ కాలనీలో గల రేగుల కుంట చెరువు సుందరికరణలో భాగంగా సేల్స్‌ఫోర్స్ ఐటీ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా స్వచ్ఛందంగా రూ. 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టిన సుందరికరణ పనులు పూర్తయిన సందర్భంగా చెరువు కట్టపై ఆదివారం ఎమ్మెల్యే గాంధీ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, , మల్లి గావాడు ఫౌండేషన్ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ పర్యావరణం పరిరక్షణ కై ప్రతి ఒక్కరు

మిగతా 2లో

# గోల్కొండ కోటలో జనసంద్రం







తగ్గలేదు. సాయంత్రం వేళ భక్తులందరు వివిధ ప్రాంతాలనుంచి తరలిరావడంతో స్వల్పంగా తొక్కిసలాట చోటుచేసుకుంది. డప్పు వాయిద్యాలు....పోతరాజుల విన్యాసాలు....యువత కేరింతలు.....అమ్మవారికి సమర్పించే భారీ తెట్టెల ఊరేగింపు గోల్కొండ కోట మార్గం అంతా భక్తులతో నిండిపోయింది. ఆదివారం రాత్రివరకు సుమారు లక్ష మంది భక్తులు తరలివచ్చినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ అర్వింద్ మహేష్‌కుమార్,ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,ఆలయ పూజారులు సాయిబాబా చారి,సురేష్ చారిలు పేర్కొన్నారు.

**బోనాల్లో ప్రధాన ఆకర్షణగా శివసత్తుల పూనకాలు....** కొందరు శివసత్తులు ప్రత్యేకంగా బోనంమీద మూడు బోనాలను నెత్తిమీద ఉంచి,గోల్కొండ కోటలోగల శ్రీఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించే ఆనందోత్సాన్ని నింపుతుంది.

**సబ్జిమండిలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు-భారీ తెట్టెల సమర్పణ.....** సబ్జిమండిలోని గంగపు త్ర సంఘం ఆధ్వర్యంలో గత 50ఏళ్ళనుంచి ప్రతి ఏటా గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక మహం కాళి అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా అమ్మవారికి బోనాలు-భారీ తొట్టెలను సమర్పించారు. ఈ ఉత్సవాలు సంఘం అధ్యక్షులు విజయ్ కిశోర్,,వేణుబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వినోద్‌కుమార్,చంద్రకాంత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

**వివిధ ప్రాంతాలనుంచి భారీగా తరలివచ్చిన తొట్టెల ఊరేగింపు.....** గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారికి తొట్టెలను సమర్పిం చేందుకు ప్రధానంగా పురానాపూల్, మంగళ్‌హాట్,కార్వాన్, ధూల్‌పేట్,గోషామహల్, చార్మినార్,గుడిమల్కాపూర్,మల్లేపల్లి,షేక్‌పేట్,సికిం దాబాద్,మెహిదీపట్నం,జియాగూడ,కార్వాన్, లంగర్‌హౌజ్ తదితర ప్రాంతాలనుంచి భక్తులు భారీ తొట్టెలనుసైతం భారీ ఊరేగింపుతోవచ్చి అమ్మవారి దేవాలయంవద్ద ప్రతిష్టించారు.

**భక్తుల సౌకర్యార్థం గోల్కొండ కోటలో ప్రత్యేకంగా 50 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు....** బోనాల ఉత్సవాలను జంట నగరాలతోపాటు సుదూర ప్రాంతాలనుంచి వేలాదిగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రతకోసం 50 మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచినట్లు బల్దియా కార్వాన్ సర్కిల్-13 ఈ.ఈ. వెంకట శేషయ్య తెలిపారు. ఈసారి ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్‌ల కోసంకూడ మొబైల్ టాయిలెట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**జల మండలి ఆధ్వర్యంలో తాగునీటి ప్యాకెట్ల పంపిణీ.....** అమ్మవారి బోనాల జాతరను తిలకించేందుకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం జల మండలి అధికారులు ప్రత్యేకంగా ఐదు లక్షల మేరకు తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేయడమేగాక, వంటలకోసం ప్రత్యేకంగా 50 తాగునీటి ట్యాంకర్లనుకూడ భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగిందని జలమండలి అధికారి తెలిపారు.

**డి.ఎం.అండ్ హెచ్.ఓ. ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు....** గోల్కొండ కోటలో భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యగా హైదరాబాద్ జిల్లా డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకటి ఆధ్వర్యంలో అత్యవసరంకోసం ఐదు అంబులెన్స్ వ్యాన్లను,వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

**కిలోమీటర్ దూరంలో వాహనాల పార్కింగ్.... ఇబ్బందులకు గురిఅయిన వాహనాదారులు.....** గోల్కొండ కోటకు ఆదివారం సుమారు లక్షకుపైగా భక్తులు తరలిరావడంతో ముందు జాగ్రత్తగా ఆలయ కమిటీ, పోలీసు అధికారులు కిలో మీటర్ దూరంలోనే అన్ని వాహనాలను నిలిపివేసి,అక్కడే వాహనాల పార్కింగ్‌కు తగిన అనుమతి ఇచ్చారు. దీంతో భక్తులు గోల్కొండ కోటకు వెళ్ళేందుకు పడరానిపాట్లు పడ్డారు. ప్రధానంగా మద్య వయస్సుగలవారు,చిన్నారులు,వృద్దులు,మహిళలు పడరానిపాట్లు పడ్డారు.

**గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు....** గోల్కొండ కోటలో బోనాల ఉత్సవాలను పురస్కరి ంచుకుని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివా సరెడ్డి ఆదేశాలమేరకు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. ఉదయ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో, గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గోల్కొండ కోట పరిసరాల్లో ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు గాను ఏ.సి.పి. ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో భారీగా పోలీసులను రంగంలోకి దింపారు. ఆది వారం రాత్రి అమ్మవారి మూడో బోనం సమర్పణ కార్యక్రమం ప్రశాంతంగా,భక్తియుతంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగర్‌కర్నూల్ ఎం.పి మల్లు రవి జన్మదిన వేడుకలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 14): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మల్లు రవి జన్మదిన కేక్ కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం హైద్రాబాద్ జూబ్లిహిల్స్‌కు చేరుకొని ఎంపి మల్లు రవిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ



కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటపల్లి రాజేష్, పీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నట్లు చెప్పారు.

# సుందర వనంగా రేగులకుంట చెరువు

**మొదటి పేజి తరువాయి :**మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ గారు అన్నారు. చెరువు చుట్టూ పరిసర ప్రాంతాలు హరిత వైభవోత్సవంగా విరాజిల్లునని, చెరువు చుట్టూ పక్కల కాలనీలు పచ్చని మణిహారం గా మారునుందని,కాలనీలో ప్రధాన రహదారికిరువైవుల అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగినది అని, కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియం అని , మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు, చుట్టపక్కల కాలనీ ల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చైతన్య, రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, కాలనీ వాసులు సీతారామయ్య, పూర్ణ, మంగపతి, రామారావు, చంద్రశేఖర్, రాజారావు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలమండి డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజి తరువాయి :**అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఇక్కడ స్థానికులు ఫిర్యాదులు చేసినా సంబంధిత చైన్‌మెన్ సెలవుపై వెళ్లడంతో ఉన్నతాధికారులు వేరే చైన్‌మెన్‌ను నియమించకపోవడం వల్ల నిర్మాణదారులు ఇష్టానుసారంగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పరిమితులు లేని నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో తొలిసారి దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో.. డీఎస్పి లైవ్ ఇండియా టూర్ ప్రకటించిన రాక్‌స్టార్ డి.ఎస్.పి



హైదరాబాద్ మహానగరంలో ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో పర్ఫార్మెన్స్ ఉంటుందని స్వయంగా ఆయనే ప్రకటించారు. జూలై 14 న రాక్స్టార్ డీఎస్పీ తన సోషల్ మీడియా ఖాతాలో లో భాగంగా హైదరాబాద్లో ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఆయన మ్యూజిక్ ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా హైదరాబాద్ నుంచే ఈ వేడుక ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన చూసిన సంగీత ప్రియుల ఆనందానికి అవదులు లేవు. 25 సంవత్సరాలుగా తాను సంగీత ప్రపంచంలో ఎన్నో విజయాలు సాధించారు. అలాంటిది మొదటి సారి హైదరాబాద్లో డీఎస్పీ లైవ్ షో ఉంటుందంటే ఎలా ఉంటుందో అని అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇన్నాళ్లు సినీ ప్రపంచంలో సంగీత రారాజుగా ఉన్నాడు. తెలుగు, తమిళ్, హిందీ ఇతర భాషాల్లో సైతం సంగీతం అందించి అందరినికి ఉర్రుతలూగించారు. ఇప్పుడు లైవ్ షో ద్వారా తన సొంత ప్రజల్ని, ఆయన్ని గుండెల్లో పెట్టుకున్న అభిమానులను అలరించాడానికి సిద్ధం అయ్యారు. కళ్లు మిరమిట్లు గొలిపై లైటింగ్, స్టేజ్ సెటప్, లైవ్ కంపోజిషన్లతో అద్యంతం అలరించ విధంగా ఈ వేడుక ఉండబోతోంది. సంగీత ప్రియులు అభిరుచికి తగ్గట్టు ఉండే వాతవరణంతో అందరిలో జోష్ నింపే మ్యూజిక్తో ఈ కాన్సెర్ట్ ఓ మరవురాని అనుభూతిగా చరిత్రలో మిగిలిపోనుంది. యూ .ఎస్. యూ.కే యూరప్, ఆస్ట్రేలియా, యూఏఈ లతో పాటు ఇతర దేశాలలో విజయవంతంగా ప్రదర్శనలు ఇచ్చి ఇప్పుడు స్వదేశం తిరిగి వచ్చారు. సొంతగడ్డపై సంగీత ప్రియులను మైకంలో పడేయ్యడానికి సిద్ధం అయ్యారు. డీఎస్పీ మ్యూజిక్, ఎనర్జీ గురించి అందరికీ తెలుసు. అంతర్జాతీయ వేదికలపై ఆయన చేసిన ఎన్నో ప్రోగ్రామ్స్ విపరీతమైన క్రేజ్ను సంపాదించుకున్నాయి. ఆయన డి.ఎస్.పి.లైవ్ ఇండియా టూర్ మ్యూజిక్కు ప్రపంచమే ఊగిపోయింది. అలాంటి డీఎస్పీ ఇప్పుడు మన దేశంలో ప్రదర్శనలు ఇవ్వడానికి పూనుకున్నారు. అందులో భాగంగా సొంత గడ్డ హైదరాబాద్లో ఆయన మొదటి ప్రదర్శనతో ఈ ప్రారంభించనున్నారు. డి.ఎస్.పి.లైవ్ ఇండియా టూర్ ప్రోగ్రామ్ను, ఏ .సి.టి.కు అనే ఈవెంట్ సంస్థ నిర్వహిస్తోంది. ఇది కేవలం సంగీత కచేరీ మాత్రమే కాదు, డ్యాన్సులతో అలరించే ఓ అద్భుతమైన సందడి కలిగించే ఈవెంట్. ప్రతీ ఒక్కరూ కాలు కదిపేలా, కన్నుల పండుగగా సాగే ఈవెంట్గా జరగబోతుందని నిర్వాకులు పేర్కొన్నారు. డీఎస్పీ క్రియేషన్స్ నుంచి వచ్చిన ఎన్నో హై-ఎనర్జీ ట్యూన్లతో ఈ షో ఉంటుందని చెబుతున్నారు. ఈ హై వోల్టేజ్ డీఎస్పీ కాన్సెర్ట్ చూడాలనే ఆసక్తి ఉన్నవారు ఏ .సి.టి.సి ఈవెంట్లు, డి.ఎస్.పి సోషల్ మీడియా ఖాతాలను గమనిస్తూ ఉండండి. అలాగే నగరంలో అక్టోబర్ 19న జరగబోయే కాన్సెర్ట్ కోసం ఏ .సి.టి.సి ఈవెంట్ అధికారిక వెబ్ సైట్లో అందుబాటులో ఉంచారు. హైదరాబాద్ కాన్సెర్ట్ కోసం టిక్కెట్లు పొందాలంటే దబ్ల్యూ .దబ్ల్యు .డల్యూ. ఏసిటీసీ ఈవెన్ట్స్. వైబ్ సైట్ ద్వారా అలాగే పే.టి.ఎం ఇన్సైడర్లో టిక్కెట్లు కొనుగోలు చేయవచ్చు. జూలై 14, 2024 నుంచి టికెట్లు అందుబాటులో ఉంటాయనీ నిర్వాహకులు తెలిపారు.

# మాన్ సూన్ రేగట్ట 15వ ఎడిషన్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హుస్సేన్ సాగర్ వద్ద తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మాన్ సూన్ రేగట్టా 2009 నుంచి 15 ఏళ్ల పాటు విరామం లేకుండా భారత్ లో సుదీర్ఘంగా నడుస్తున్న జూనియర్ నేషనల్ రేగట్టా. విజేతకు ప్రతిష్ఠాత్మక మాన్ సూన్ రేగట్ట ట్రోఫీ, ఈ జాతీయ ర్యాంకింగ్ ఛాంపియన్ షిప్ లో అత్యంత నిలకడైన నావికునికి ఎస్ హెచ్ బాబు మెమోరియల్ ట్రోఫీ ఇవ్వబడును. ఈ ఏడాది తమిళనాడు, మధ్యప్రదేశ్, మైసూర్, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రికార్డు స్థాయిలో 140 మంది నావికులకు రుతుపవనాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. నౌకాదళంలో దాదాపు 40 శాతం ఆతిథ్య రాష్ట్రమైన తెలంగాణ నుండి ఉన్నాయి.

ఈ కార్యక్రమానికి సర్ఫరాజ్ అహ్మద్, ఐ.ఎ.ఎస్. ఈ బహుమతి ప్రదానం చేడానికి,ముఖ్య అతిథిగా జూలై 20న సాయంత్రం 4 గంటలకు అధ్యక్షత వహిస్తారు.ఐఎల్ సీఏ4, 29ఈఆర్, ఇంటర్నేషనల్ 420 అనే మూడు కొత్త బోట్లను ఈ ఏడాది కొత్తగా చేర్చారు. గత కొన్నేళ్లుగా ప్రీతి కొంగర 2023 ఆసియా క్రీడలకు వెళ్లడంతో తెలంగాణ 470 తరగతిలో ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇంటర్నేషనల్ 420ని ట్రాన్సిషన్ క్లాస్ గా ప్రవేశపెట్టడం వల్ల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించాం.

తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సుహైమ్ షేక్,

అండర్ -16లో స్థానిక తెలంగాణ అమ్మాయి దీక్షిత కొమరవెల్లి టాప్ సీడ్ గా నిలవగా, తమిళనాడుకు చెందిన శ్రేయా కృష్ణ రెండో స్థానంలో నిలిచింది. షిల్లాంగ్ లో నేషనల్స్ గెలిచిన బాలురకు గోవర్ధన్ పల్లారా నాయకత్వం వహించనున్నాడు. అండర్-18 లేజర్ క్లాస్లో మధ్యప్రదేశ్, గోవా జట్ల మధ్య గట్టి పోటీ నెలకొనగా, అండర్-19 మిక్స్ క్లాస్లో తెలంగాణ కు చెందిన టాప్ సీడ్ వైష్ణవి వీరవంశం, సిబ్బంది శ్రవణ్ కత్రావత్ ఆధిపత్యం చెలాయిస్తున్నారు. అండర్-18 బాలికల విభాగంలో భోపాల్ కు చెందిన సౌమ్య సింగ్, ఒరిస్సాకు చెందిన అలియా సబీన్, బాలుర విభాగంలో గోవాకు చెందిన యువరాజ్ యాదవ్, భోపాల్ కు చెందిన శశాంక్ బాథమ్ టాప్ సీడ్ లుగా నిలిచారు.థాయ్ లాండ్, ఆస్ట్రేలియా, హాంకాంగ్, భారత్ లకు చెందిన అంతర్జాతీయ న్యాయమూర్తులతో కూడిన అంతర్జాతీయ జ్యూరీ థాయ్ లాండ్ కు చెందిన రుట్ సుబ్బిరామ్ అధ్యక్షతన జరిగే ఈ 29 ఇయర్ స్కిఫ్స్ లో మధ్యప్రదేశ్, గోవాల మధ్య ఐఎన్ఎస్ మండోవికి చెందిన నావికులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రేస్ మేనేజ్ మెంట్ కు శ్రీకాంత్ చతుర్వేది ఇంటర్నేషనల్ రెజ్ ఆఫీసర్ నేతృత్వం వహిస్తారు.

# యూసఫ్ గూడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మల్లయోధుల పోటీలు

**- జాతీయస్థాయి పోటీలకు 30 మంది ఎంపిక - విజేతలకు పథకాలు అందజేసిన చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసఫ్ గూడ లో నిర్వహించిన మల్లయోధుల పోటీలలో విశేష స్పందన వచ్చింది. జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, యూత్ ఐకాన్ వి.నవీన్ యాదవ్ ఆద్వర్యం లో యూసఫ్ గూడ చెక్ పోస్ట్ వల్లాల గ్రండ్స్ లో తెలంగాణ ఆర్మేచర్ మల్లయోధుల అసోసియేషన్ పర్యవేక్షణ లో 2024 అండర్ 23 స్టేట్మెంట్, ఫ్రీస్టైల్స్, గ్రికో పురుషుల, మహిళల మల్లయోధుల ఛాంపియన్షిప్ నిర్వహించారు. అండర్ 23 రాష్ట్ర ఛాంపియన్షిప్ లో భాగంగా నిర్వహించిన పోటీలో 22 జిల్లాల నుంచి 90 మంది మల్లయోధులు పోటీపడగా 30 మంది మల్లయోధులు బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి అరహత సాధించారు. గోల్డ్ మెడల్ సాధించినవాళ్ళు నేషనల్స్ లో ఆడనున్నారు. మల్లయోధుల ప్రోత్సాహకులు, ఇండియన్ స్టైల్ వ్రెస్లింగ్ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, యూత్ ఐకాన్ వి.నవీన్ యాదవ్ విజేతలకు బంగారు,వెండి,కాంస్య పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా గెలిచిన మల్ల యోధులు మాట్లాడుతూ మల్ల యోధులు కి నిరంతరం ప్రత్సాహం కల్పిస్తూ ముందుకు నడిపిస్తున్న చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్ కు కృత్ఙతాలు తెలిపారు. నేడు ఇలాంటి నాయకులను చూడటం అరుదుగా పేర్కొన్నారు.





కార్యక్రమం లో మత్ కమిటీ సభ్యులు జాఫర్, ఉమేష్ ప్రవీణ్ కుమార్, చిత్రపురి హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ యాదవ్(వెంకట్ యాదవ్),ఎం.మల్లిఖార్జున్ యాదవ్, ఆదిత్య యాదవ్, అభిమన్యు యాదవ్, ఆంజనేయులు, యాదయ్య, సంతోష్ పైలవన్, పాండు, నర్సింగరావు, చందాకాంత్ కలిఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి



సైఫాబాద్,మేజర్ న్యూస్ : తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (AITUC) హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో బంజారాహిల్స్ జహీరానగర్ లేబర్ అడ్డ నూతన కార్య వర్గాన్ని నియమించడం జరిగిందని. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చెట్టుకింది శ్రీనివాస్ వెల్లడించారు.గౌరవ అధ్యక్షులుగా హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ అధ్యక్షులు బాలస్వామి. ఉపా ధ్యక్షులుగా. ఆంజనేయులు. వెంకటేష్, రాములు. రాయుడు నాయక్. భాస్కర్ నాయక్.ప్రధాన కార్యదర్శి. గోపాల్. సాహాయక కార్యదర్శి. జి చంద్రయ్య. బక్కయ్య .సావు శ్రీశైలం.యాదయ్య. వీరయ్య. గోపాల్ నాయక్. వీరితోపాటు 35 మందితో కమిటీ వేయడం జరిగిందని అతిథులుగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చెట్టుకింద శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి హాజరయ్యారని. కార్మికులు బి ఓ సి స్టాఫ్ వేర్ ను రెన్యువల్ చేసే సమయంలో మీ సేవలో రిజిస్ట్రేషన్ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం -ఓటిపి వేలిముద్ర సిస్టన్ని తొలగించాలని తెలంగాణ రవాణా శాఖను శ్రీనివాస్ డీమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని. అడ్డలపైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళలకు టాయిలెట్లు ఏర్పాటు చేయాలి.ఐదు రూపాయల భోజనం సదుపాయం కల్పించాలని. రేషన్ కార్డు లేని కార్మిక కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, .ప్రతి కార్మికునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ జిల్లాలోని అన్ని అడ్డాల నుండి కార్మికులను సమీకరించి చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్టు హైదరాబాద్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెట్టుకింది శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కందుకూరు, మేజర్న్యూస్ ( జూలై 14): 20 ఏళ్ల క్రితం కందుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో 10 వ తరతగతి చదివిన 2003-04 బ్యాచ్ 140 విద్యార్థులంతా కలిసి సందడి చేశారు. ఆదివారం మండలంలోని రిస్టార్ట్లో కలిసి చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. సమ్మేళనం పేరిట నిర్వహించిన కార్యక్రమానికి దూర ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులు వచ్చారు. బాల్యపు చిలిపి చేష్టలు మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు బోధించి ప్రయోజకులను చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్రెడ్డి, అయూబ్, లక్ష్మారెడ్డి, ఆనంద్ కుమార్, నర్సింహ, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీ, మైత్రి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE XXIV
ADDL. CHEW JUDGE, CITY CIVIL
COURTS AT: HYDERABAD
O.S.NO. 258 OF 2024

Between

1. Mr. Pritesh Pitti S/o. Late Sri Vinod Kumar Pitti, 2. Mr. Ritesh Pitti S/o. Late Sri Vinod Kumar Pitti 3. Mrs. Nisha Agarwal W/o. Sri Dheeraj Kumar Agarwal 4. Manisha Agarwal W/o. Sri Vishal Agarwal ...Plaintiffs

And

1. The Commissioner Greater Hyderabad Municipal Corporation Tank Bund, Hyderabad
2. All Concerned .... Defendants

To

All Concerned (Defendant No.2)

Please take notice that the above case i.e. O.S.N0.258 of 2024 is filed for Declaration of Legal Heirs of Late Sri Vinod Kumar Pitti in favour of Plaintiffs and the said matter stands posted on 05/08/2024 for the appearance of All concerned. Now All concerned are hereby required to be present either in person or through Advocate at 10:30 AM on 05/08/2024 before the Hon'ble Court failing which the matter will be proceeded as per law.

// BY THE ORDER OF COURT//
Kamal K Bohra (T.S.621/1998)
A.N.Srinivas,(T.S.600 / 1998)
Ananth Srikanth (T.S.776/2002)
ADVOCATES,
ADVAIT LEGAL ASSOCIATES,
13-6-434/A/33/2, 3rd floor, Above DBS Bank, Opp to Pillar No.83,
Maruthi Nagar, Attapur,
Hyderabad-500008.
Cell: 9908516688/9347436524

# యంగ్ ఫిల్మ్ మేకర్స్ కోసం కీన్ కంటెంట్ స్టూడియోస్ ప్రారంభం..




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :యువ చిత్ర నిర్మాతలు, నటీనటులకు సాధికారత కల్పించే లక్ష్యంతో కీన్ కంటెంట్ స్టూడియోస్ ను స్థాపించినట్లు వ్యవస్థాపకులు ఈ.శరత్ గౌడ్ పేర్కొన్నారు.మాదాపూర్ సిద్ధి వినాయక నగర్ లో సరికొత్త ఫిల్మ్ మేకింగ్ స్టూడియో కీన్ కంటెంట్ స్టూడియోస్ ఓపెన్ చేశారు. సినిమాలు తీయాలని అనే ఆసక్తిగల యువత కోసం ఒక సినిమా మేకింగ్ ప్లేస్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలాంటి వారి కోసం తాము అండగా ఉంటా మని స్పష్టం చేశారు. తాము ఇప్పటికే దాదాపు 100 షార్ట్ ఫిలిం లను తీయ దానికి లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వీటి కోసం డైరెక్టర్ లను సైతం సిద్ధం చేశామని చెప్పారు. స్క్రిప్ట్ రైటింగ్ నుండి పోస్ట్ ప్రొడక్షన్ వరకు అన్ని తమ స్టూడియోలోనే చేసుకోవచ్చని అన్నారు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేని యం గ్ ఫిల్మ్ మేకర్స్ కు ఈ స్టూడియో ఎంతో గానో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.

## వైద్య శిబిర నిర్వాహకులకు వందనం : సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రజల అవసరాలను గుర్తించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న అగర్వాల్ సమాజ శాఖ వారికి తాము అండగా నిలుస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ అన్నారు. హిమాయత్ నగర్ డివిజన్లో వరుసగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలకు చేతులెత్తి తన వందనాలు తెలుపుతున్నాను పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మెల్కోటి పార్కులో అగర్వాల్ సమాజ శాఖ వ్యవస్థాపకులు పూజ గుప్తా, అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత బిపి, షుగర్, కంటి మరియు దంత పరీక్షల వైద్య శిబిరాన్ని జి రామన్ గౌడ్ ప్రారంభించారు. ఉదయం పార్కు ఆవరణంలో ఏర్పాటు చేసిన శిబిరం లో వృద్ధులు, యువకులు, మహిళలు పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయటమే కాకుండా వారికి హాస్పటల్ లో ఉచిత కన్సల్టేషన్ సౌకర్యం సైతం కల్పించారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ... తమ డివిజన్లో ప్రజల ఆరోగ్య భద్రత కోసం వైద్య శిబిరాల ను స్వాగతిస్తామని అన్నారు. అశోక్ నగర్ కు చెందిన అగర్వాల్ సమాజ్ శాఖ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నందుకు అభినందిస్తున్నామన్నారు. తమ డివిజన్లో వైద్య శిబిరాలను నిర్వహించే వారికి తమ ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని వయోభేదం లేకుండా అందరూ గుర్తించాలని అన్నారు. త్వరలో మెగా వైద్య శిబిరాన్ని డివిజన్లో నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దాదాపు 250 మంది వైద్య పరీక్షలను చేయించుకున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమంత్ అగర్వాల్, సంజీవ్ అగర్వాల్, చందు బన్సాల్, అనూప్ బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలను అధిగమింప చేయగలిగేది కవిత్వమే



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃమానవ జీవితము మహోన్నతమైనదని అందులో కష్టాలు, సుఖాలు, సంతోషాలు, దుఃఖాలు ఇటువంటివన్ని సంభవిస్తు ఉంటాయని, వాటిని అధిగమించాలంటే కవిత్వం తోడ్పతుందని సినీ విజ్ఞాన విశారద ఎస్.వి .రామారావు అన్నారు. ఆదివారం మోహన్‌నగర్‌లోని కోసరాజు ఆర్తి అండ్ జాహ్నవి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు హాలులో సాహితీకిరణం నిర్వహించిన వీధి చుక్కలు పుస్తకావిష్కరణ సభలో వారు పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సభకు అధ్యక్షత వహించిన రమణ వెలమకన్ని తన ప్రసంగంలో అనాధ బాలుర అవస్థలపై కోసరాజు సామ్రాజ్యం సంకలన పరిచిన ఈ పుస్తకంలో ఎన్నో ఉత్తమమైన కవితలున్నాయన్నారు. సాహితీ వేత్త డా. వై. రామకృష్ణారావు తన ప్రసంగంలో ఈ పుస్తకంలోని కవితలలో ఏది ఉత్తమమయిందో తేల్చటానికి ఎంతో ఇబ్బంది అయిందని, ఎందుకంటే ఇందులోని కవితలన్నీ ఉత్తమంగా ఉన్నాయన్నారు. డా. పి లలితవాణి పుస్తకం పరిచయం కావించారు. సభను ప్రారంభించిన సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు సభ యొక్కముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. పొత్తూరి విజయలక్ష్మి వందన సమర్పణ కావించారు. తొలుత పెద్దూరి వెంకటదాసు కన్నవారి కలలు – పిల్లల బాధ్యతలు అనే అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనంలో తంగిరాల చక్రవర్తి, గజవెల్లి, యం బాలగంగాధరయ్య, ఉప్పల రాధాక్రిష్ణ, గాడేపల్లి మల్లికార్జునుడు, పస్నోజు అంజన్‌కుమార్, వై. రామక్రిష్ణ, జి. సీతారామారావు, డి.పంకజ మల్లిక్, డా. మల్లాది విజయలక్ష్మి, యం. అరుణకుమారి, జి. రుక్మిణి, పేరి అన్నపూర్ణ, నారుమంచి పాల్గొన్నారు. మల్లాది వెంకటరమణ, రాజేంద్రప్రసాద్ సహకారంతో సభ విజయవంతమైనదని నిర్వాహకులు తెలిపారు.

## హాఫేలే రీ ఇన్ఫోర్స్ డిజిటల్ లాక్‌ని తెలంగాణ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇది వేలిముద్ర,, ఆర్ఎఫ్ఐడి కార్డ్, పాస్వర్డ్ మరియు మొబైల్ అప్లికేషన్ ద్వారా దీనిని ఉపయోగించబచ్చును లాక్ తలువును మూసివేసిన 3 సెకన్లలోవు భద్రత కల్పిస్తుంది. మరియు అత్యంత భద్రతను నిర్ధారించే బలమైన డెడ్బోల్ట్ కనెక్షన్ను అందిస్తుంది.హైదరాబాద్, జూలై 14, 2024..హాఫెలే, ఫర్నిచర్ ఫిట్టింగ్లు మరియు ఆర్కిటెక్చరల్ హార్డ్వేర్ల యొక్క ప్రముఖ అంతర్జాతీయ తయారీదారు మరియు సరఫరాదారు, 150 కంటే ఎక్కువ దేశాల్లో విస్తరించి ఉంది. ఇప్పుడు ఆ సంస్థ తెలంగాణతో పాటు జాతీయ మార్కెట్లోకి దాని ఇంటిగ్రేటెడ్ రేంజ్తో మరింత మరియు మెరుగైన గృహహ భద్రతకు కొత్త డిజిటల్ లాక్ ను ప్రవేశపెట్టింది. ఈ శ్రేణితో ఇది కస్టమర్కు డిజిటల్ యాక్సెస్ ఉన్న కొత్త మోడ్ల తళాన్ని అత్యంత అధునాతన సాంకేతికతలు, భద్రతా లక్షణాలు, అనుకూలమైన సెట్టింగ్ల తో అందిస్తుంది; ఇంటి భద్రత పట్ల వినియోగదారులకుండే భద్రతా పరమైన అన్ని సమస్యలను దృస్తిలో పెట్టుకొని దీనిని అందుబాటులోకి తీసుకొని రావడం జరిగింది. హాఫేలే రీ నుండి ఈ సొల్యూషన్స్, కస్టమర్ నిర్దిష్ట జీవనశైలి ప్రకారం మరియు విశ్రాంతి సమయంలో ఒకే లాకింగ్ పరికరం ద్వారా హోమ్ యాక్సెస్ యొక్క బహుళ-డైమెన్షనల్ అంశాలను నియంత్రించవచ్చు. ఈ లాక్ ఉన్నతమైన కార్యాచరణను మరియు అధునాతన సౌందర్యాన్ని అందిస్తుంది. ఉపయోగించడానికి సులభమైనది. మరియు దీనిని అమర్చడం కూడా చాల సులభమైంది. హాఫెల్ స్మార్ట్ లివింగ్ యాప్ ద్వారా ఆపరేట్ చేసే వెసలుబాటు కూడా ఉంటుంది. లాక్ వేలిముద్ర, ఆర్ఎఫ్ఐడి కార్డ్, పాస్వర్డ్ మరియు మొబైల్ అప్లికేషన్ ద్వారా యాక్సెస్ను(ఉపయోగి ంచుకునే అవకాశాన్ని) అందిస్తుంది. అధిక భద్రతను అందిస్తూ, లాక్ తలువును మూసివేసిన 3 సెకన్లలోవు రక్షిస్తుంది మరియు అత్యంత భద్రతకు భరోసానిచ్చే బలమైన డెడ్బోల్ట్ కనెక్షన్ను అందిస్తుంది.

## వనస్థలిపురం సురభి థియేటర్‌లో ఆకట్టుకున్న బాలనాగమ్మ నాటక ప్రదర్శన





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియం ప్రాంగణంలోని సుదభి థియేటర్‌లో ఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన బాలనాగమ్మ నాటక ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. శ్రీ వినాయక నాట్యమండలి (సురభి కళాకారులచే) వారు నిర్వహించిన ఈ నాటక ప్రదర్శన ఆత్యంతం ఆహుతులను ఆలరించింది. నాటక ప్రదర్శనలో కళాకారుల హావ భావాలు, నటనా చాతుర్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమాను తలపించే విధంగా థియేటర్ సెట్టింగ్ ఆకట్టుకుంది. నాటక ప్రదర్శనలో కళాకారుల నటనా చాతుర్యాన్ని నాటకాభిమానులు అభినందిస్తు కళాకారులను అభినందిస్తు రాబోయే తరాలకు సురభి నాటకాన్ని అందించడం కోసం నాటకాలను ప్రోత్సహించాలని, కళాకారులను ఆదరించాల్సిన అవసరం ఉందని ఈసందర్భంగా కళాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మధురానగర్ సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోడే

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. ఇంతవరకు ఉన్న కమిటీకి రెండు సంవత్సరాల పదవీ కాలం ముగియడంతో నూతన కమిటీకి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. కాలనీలోని సామాజిక భవనం (శ్రీ సాగి రామకృష్ణం రాజు కమ్యూనిటీ హాలు)లో జరిగిన ఈ ఎన్నికల్లో కాలనీ వాసులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంతంగా ముగిసిన ఈ ఎన్నికల్లో నూతన కమిటీకి అధ్యక్షునిగా ఎం.ప్రతాప్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎన్.వి.మనోహర్‌రావు విజయం సాధించారు.

ఈ పదవికోసం పోటీ చేసిన డాక్టర్ శ్రీలక్ష్మికి 247 ఓట్లు రాగా ఎన్‌వీ మనోహర్‌రావుకు 371 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా కోడే సాంబశివరావు విజయం సాధించారు. కోడే సాంబశివరావుకు 342 ఓట్లు రాగా ఈ పదవికోసం పోటీచేసిన ఎం.వీ.శేషాచారికి 238 ఓట్లు వచ్చాయి. సంయుక్త కార్యదర్శిగా సి.హన్మంత్‌రావు ఎస్.రాజన్‌బాబుపై విజయం పొందారు. హన్మంత్‌రావుకు 398 ఓట్లు రాగా రాజన్‌బాబుకు 193 ఓట్లు వచ్చాయి. కోశాధికారిగా కే.సుగుణ గెలుపొందారు. కే.సుగుణకు 320 ఓట్లు రాగా ఈ పదవికోసం పోటీ చేసిన బి.వెంకటరావుకు 251 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అనంతరం విజేతల పేర్లను నిర్వాహకులు ప్రకటించారు. వీరితోపాటు మిగతా కార్యవర్గాన్ని కూడా సభ్యులు ఎన్నుకున్నారు. వీరి పదవీకాలం ఇప్పటి నుండి రెండు సంవత్సరాల పాటు (2026 వరకు) ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గం ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము కాలనీ అభివృద్ధికోసం తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం కాలనీ ముఖ్య సలహాదారులు ముకుంద భరత్ సాగర్ సమక్షంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షులు గా నరసింహ, జనరల్ సెక్రటరీగా జె సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ చారి, కనకయ్య, శ్రీధర్, కోశాధికారిగా శ్రీనివాస్ చారి, దామోదర్, కె మల్లేష్, అడ్ వైజర్స్ గా గోపాల్ రెడ్డి, రాజయ్య, ఎస్ కృష్ణ,పాండు, జాయింట్ సెక్రటరీస్ గా ఎం సంతోష్, లింగస్వామి, తిరుమల రావు, పరమేష్ చారి, కమిటీ మెంబర్స్ గా పి రవి, టి ప్రవీణ్, బి లక్ష్మీనారాయణ, ఎన్ సురేష్, కె సురేష్ సాగర్, రామచందర్, శివ, సత్యనారాయణ, కిరణ్ కుమార్ యాదవ్, డాక్టర్ శ్రీను, కె అరుణ్ కుమార్, వి శ్రీనివాస్, కె తిరుమలేష్, మాదేశ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఎల్లవేళలా కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, అధికారులను, ప్రజా ప్రతినిధులను కాలనీలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి కాలనీ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగష్టు నెలలో రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి పౌరాణిక పద్య నాటక ప్రదర్శనలు

### కళాకారులు, సమాజాల వారు మార్పును గమనించాలని కోరిన సమాఖ్య

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఎన్జీఓస్‌కాలనీ కార్యవర్గం వారు జూలై 1వ తేదీన సమావేశమై పౌరాణిక పద్యనాటక పోటీలు నిర్వహించడానికి తీర్మాణించారు. కానీ అభినయ ఆర్ట్స్ తిరుపతి వారు జాతీయ స్థాయి నాటకపోటీలు నిర్వహించు చున్నందున అనేక సమాజముల వారు, కళాకారులు ఈ తేదీలను మార్పు చేసి ఆగష్టు నెలలో నిర్వహించాలని కోరినందుకు సమాఖ్య వారి స్టీరింగ్ కమిటి వారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆగష్టు 15, 16, 17 తేదీలలో ఆహ్వాన పౌరాణిక పద్య నాటకిక పోటీలను జరిపించ ఆగష్టు 18వ తేదీన ఎగ్జిబిషన్ నాటిక ప్రదర్శన జరిపి సమావేశము, ఉత్తమ ప్రదర్శనలకు మహుమతి ప్రధానము చేయాలని తీర్మానించినట్లు సమాఖ్య వారు తెలిపారు. కాబట్టి సమాజముల వారు, కళాకారులు ఈ మార్పును గమనించాలని ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు, కన్వీనర్ వి.వి. సుబ్బారావులు తెలిపారు. వివరాలకు 7989871720 ఫోన్ నెంబర్‌లో సంప్ర దించాలని ఈ సందర్భంగా అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు తెలిపారు.



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలను పురస్కరించుకుని ఆదివారం సబ్జిమండిలోని గంగపుత్ర సంఘం బస్తీనుంచి ప్రత్యేకంగా శోభదేవి,శివశంకర్,హేమావతి తదితరుల నెత్తిమీద బోనంను పెట్టుకుని పురవీధులగుండా గోల్కొండ కోటలోని అమ్మవారికి భక్తి పారవశ్యంతో అమ్మవారికి సాక,తొట్టెలతోపాటు బోనాలను సమర్పించారు.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ భాగ్యనగర్ కాలనీకి చెందిన సత్యం గత కొంతకాలం క్రితం అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆసుపత్రిలో అయిన ఖర్చులకు గాను ఆసుపత్రి బిల్లులతో సీఎంఆర్ఎఫ్ కి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైన 30 వేల రూపాయల చెక్కును ఆదివారం బాధితుడు సత్యంకి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పేద ప్రజలు ఆసుపత్రిపాలైతే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాంటి పరిస్థితులు లేకుండా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కింద పది లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి,రోహిత్,నరేందర్, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నిరుద్యోగ సమస్యతీరడంలేదు

సైఫాబాద్,మేజర్ న్యూస్ : ఏ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చినా పార్టీ మాని పిస్టోల్లో ప్రకటించిన సంక్షేమ,అభివృద్ధి, నిరుద్యోగ సమస్య లను పూర్తి స్థాయిలో పరిస్కరిస్తామని ప్రజలను నమ్మిస్తూ అధికారం లోకి వొచ్చి ధగా చేయడం పరిపాటి అయ్యిందని భారత జాతీయ లోక్ ధళ్, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు తప్పు పట్టారు. ఆదివారం పార్టీ కర్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రధాంగా మహిళల కు తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం సాహెతు కంగా లేదని, అదే విద్యార్థుల కు పూర్తి స్థాయిలో బస్సు ల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తూ, 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఉచిత అవకాశం కల్పిస్తే సబబుగా ఉండేదని పుల్లురు తన అభి ప్రయాన్ని వ్యక్తం చేశారు. నిరుద్యోగు లు తమ హక్కుల కోసం ప్రశ్ని స్తే పోలీసులతో కొట్టిస్తున్న రేవంత్ రెడ్డి పాలన నాటి నిజాం పాలన జ్ఞప్తి కి వొస్తోందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం ఏమో కానీ కూరగాయాల.. గాయాలురాష్ట్ర ప్రజలు భరించలేక స్తమత మవుతుంటే.. తాజాగా ఇంటి విద్యుత్ బిల్లులు వేలల్లో వొస్తున్నాయని.. కాంగ్రెస్ పార్టీని తాము గెలిపించి తప్పుచేశామనే అంతర్ మదనలో ప్రజలు ఉన్నారని, పైగా ఏ రూపం లోనయినా రాష్ట్ర కజానా నింపుకోవడానికి ముఖ్యమంత్రి పన్నుల పేరుతో పజాల పై మరో ఆర్థిక దోపిడీకి పావులు కదుపుతున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రేవంత్ రాష్ట్రపాలన గాడిలో పెట్టకుండా ఢిల్లీ చుట్టూ తిరగడానికిసమయాన్ని వృధా చేస్తూ ప్రజల సంక్షేమం గాలికి వొదిలేశారన్నారు. పిరాయింపులను ప్రోచాహిస్తున్న ముఖ్యమంత్రి గతంలో ఇదే తీరుగా టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఎం ఎల్ ఏ లను చేర్చు కుంటే అన్న మాటలు గుర్తెరగాలని గతం లోని రేవంత్ వాఖ్యలను జ్ఞాపకం చేశారు.. కాంగ్రెస్ పాలనలో తమ బతుకుల్లో మార్పు కనిపిస్తుందేమో అని ఆశించిన ప్రజలకు చీకటి మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అప్పులు ఉన్నా ప్రాలపై ఆర్థిక భారం పడలేదని గుర్తు చేశారు. కరెంటు బిల్లుల మోతతో. అధిక నిత్యావసరం సరుకుల ధరలతో రాష్ట్ర ప్రజలు స తమత మ వుతున్నార నే విషయాన్నీ ముఖ్యమంత్రి గమనించాలని, నిరుద్యోగ సమస్య, %౦ఎ, ౯%, బీసీ విద్యార్థుల ఫీ రీఇంబర్స్ మెంట్స్ సకాలం లో విడుదల చేయాలనీ. కొద్దీ కాలం లోనే ప్రభుత్వం పై ప్రజలకు ఏవగింపు కలగడం శోషనియ మని పుల్లూరు పెదవి విరిచారు. కార్యక్రమం లో వివిధ జిల్లాల నేతలు తగరపు నర్సింహా, దప్పుల జలంధర్, గడ్డం ప్రవీన్ రెడ్డి, సూర్య నారాయణ యాదవ్, గోవర్ధన్ షిండే,మనోహర్ గౌడ్, తెలుకంటే వెంకట్, ప్రసాద్, పాండే. ఎం రెడ్డి, కే డీ, తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ ఆయిల్ 'స్టార్మ్-ఎక్స్' పారాదీప్ నుంచి చెన్నైకి ఫస్ట్ డెలివరీ

## ఇది రేసింగ్ కార్ల కోసం రూపొందించిన ఇంధనం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇండియన్ ఆయిల్ ప్రత్యేకంగా రేసింగ్ కార్ల కోసం రూపొందించిన హై ఆక్టేన్ గ్యాసోలిన్ 'స్టార్మ్-ఎక్స్' ఇంధనాన్ని పారాదీప్ రిఫైనరీ నుంచి మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (చెన్నై)కి ఫస్ట్ డెలివరీ చేసింది. ఈ ప్రీమియం రేస్ ఇంధనాన్ని ఇండియన్ ఆయిల్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ సెంటర్ (ఫరీదాబాద్) అభివృద్ధి చేసింది. అత్యాధునిక పారాదీప్ రిఫైనరీలో ఉత్పత్తి చేయబడింది. ఇది పానిపట్ రిఫైనరీ నుంచి 2జీ ఇథనాల్‌తో సహ అధునాతన, అధిక ఆక్టేన్ రేటింగ్ గ్యాసోలిన్ స్ట్రీమ్‌లను మిళితం చేస్తుంది. బ్యూరో వెరిటాస్ (దుబాయ్) ధృవీకరించింది.ఇండియన్ ఆయిల్ ఇటీవల భారత్, అంతర్జాతీయ సర్క్యూట్‌లో టాప్ ఎండ్ మోటార్ రేసింగ్ ఈవెంట్‌ల కోసం ప్రీమియం రేసింగ్ ఇంధనాన్ని విడుదల చేసింది. ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య స్ఫూర్తితో ఈ ప్రీమియం రేసింగ్ ఇంధనాల పరిచయం జరిగింది. మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో 2024 సీజన్‌లో ఇండియన్ నేషనల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ 3వ, 4వ రౌండ్‌లు జరగనున్నాయి. ఈ రేసింగ్ కోసం స్టార్మ్ ఎక్స్ సరఫరా చేయడానికి ఇండియన్ ఆయిల్, మద్రాస్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. 3వ రౌండ్ కోసం 55 బ్యారెల్స్ స్టార్మ్ ఎక్స్ డెలివరీ చేశారు. పారాదీప్ రిఫైనరీ ఈ ప్రీమియం రేస్ ఇంధనాన్ని అభివృద్ధి చేయడంలోనూ ఉత్పత్తి చేయడంలోనూ కీలక పాత్ర పోషించింది. ఈ ఈవెంట్‌లో ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) వీ సతీష్ కుమార్, ఎన్ సెంథిల్ కుమార్ డైరెక్టర్ (పైప్‌లైన్స్), అలోక్ శర్మ డైరెక్టర్ (ఆర్ అండ్ డీ) పాల్గొన్నారు.

# బిసిల కులగణన తరువాతే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే అరు నెలల్లో,పంచాయితీ ఎన్నికల కంటే ముందే బీసీ కలగనన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వ హిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షులు దుర్గయ్య గౌడ్ అన్నారు. దానిలో భాగంగా అధికారం లోకి రాగానే అసెంబ్లీలో బిసిల కలగనన మీద చర్చ జరపడం అసెంబ్లీలో తీర్మానం చేయడం దానికి సభ ఆమోదం పొందడం 150 కోట్ల బడ్జెట్ కేటాయించడం హర్షదాయకం.కానీ ఈ మధ్య కొన్ని వార్త పత్రికల్లో టీవీల్లో పంచాయతీ ఎన్నికల తరువాతనే బిసిల కలగనన అనే ప్రచారం జరగడం దానికి ముఖ్యమంత్రి స్పందించక పోవడం వల్ల బిసీలలో కలవర మొదలింది . కాంగ్రెస్ పార్టీ రాహూల్ గాంధీ హామీ మేరకు తెలంగాణలో బిసిల కుల గణన చేసిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని నేడు తెలంగాణ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కి బీసీ సమాఖ్య ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.దీనిపైన పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్ నగర్ పంచాయితీ రాజ్ ఛాంబర్ సెక్రెటరీ యాచారం వేంకటేశ్వర్లు,తెలంగాణ ఉద్యమ కారులు సీనియర్ అడ్వకేట్ యాదయ్య ,బీసీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి బి,రవికుమార్ గౌడ్ తదితర నేతలు పాల్గొన్నారు.



# డాక్టర్.నటరాజన్ కే.గణపతి ' సింథనై థుళిగల్' ఆవిష్కరణ..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః 'నమురాధాసింథై' తమిళ మ్యాగ్జిన్ (చెన్నై)26వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది.తమిళ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డా.నటరాజన్ కే.గణపతి గత 25సంవత్సరాలుగా రచనలు చేస్తున్నట్లు కతెలిపారు.ఆవిష్కరించబడిన పుస్తకం తన 2వ పుస్తకమని తెలిపారు.. పట్టుకొట్టై ప్రభాకర్ అంతార్జాతీయ ఖ్యాతి గల రచయిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నటరాజన్ కే.గణపతి(ప్రథమపురి కాలనీ, కాప్రా ,సికింద్రాబాద్) రచించిన ' సింథనై థుళిగల్'(ఆలోచనా బిందువులు...థాట్ డ్రాప్స్)పుస్తకాన్ని ముఖ్యఅతిథి ఆవిష్కరించారు.ఈ పుస్తకంలో కవితలు, కథలు ఉన్నాయని పుస్తకరచయిత తెలిపారు. తనజీవిత అనుభవాలకే అక్షర రూపమిచ్చానని రచయిత తెలిపారు. హైదరాబాద్‌లో తమిళ సంస్కృతిని వ్యాప్తం చేసేందుకు, తమిళ రచయితలు ఒకే వేదికపై వచ్చేందుకు ఈ వేడుక దోహదపడుతుందన్నారు. హైకోర్టు ,సెషన్స్‌కోర్టు హైదరాబాద్‌లో తన సేవలను అడ్వకేట్ నోటరీ సేవలను అందిస్తున్నారు నటరాజన్. సికింద్రాబాద్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులుగా సేవలు అందించారు నటరాజన్ కే.గణపతి.పుస్తకావిష్కరణ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. 'నమురాధాసింథై' తమిళ మ్యాగ్జిన్ (చెన్నై)26వ వార్షికోత్సవం నిర్వాహకులకు ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ రచయిత నటరాజన్‌ను ఘనంగా సత్కరించింది. 135పేజీలుల్లో టెంపుల్స్‌గురించి, లీగల్ అంశాలతో షార్ట్‌స్టోరీస్ రాసారు. సింగర్, అడ్వకేట్, ఆర్టిస్టు,జర్నలిస్టుగా పనిచేసారు నటరాజన్ కే.గణపతి. తొలిపుస్తకాన్ని సింగపూర్‌లో ఆవిష్కరించిన్నట్లు రచయిత తెలిపారు.

# శైలజామిత్ర కథల సంకలనం 'వష్టి' దాచుకోవాల్సిన పుస్తకం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః లేఖిని రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి శైలజామిత్ర రచించిన క థాసంకలనం 'వష్టి'ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది.ముఖ్యఅతిథిగా కేంద్రసాహిత్యఅకాడమీ అవార్డు గ్రహీత సయ్యద్‌సలీం హాజరయ్యారు. రచయిత్రి శైలి, ముద్ర,సంతకం విశిష్టంగా ఉన్నాయని వాటిని కొనసాగించాలని సూచించారు.డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళ జీవితాలో ఎన్నో మలుపులు ఉంటాయని చెప్పుకోలేని సంఘర్షణ ఉంటుందని, వాటిని కథలు గా రాస్తే ఎన్నైనా రాయవచ్చునని అన్నారు. స్వేచ్ఛతో పాటు బాధ్యతలు, ప్రమాదాలకు దూరంగా స్త్రీలు ఉండాలని సూచించారు.లేఖిని అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి సభకు అధ్యక్షత వహించారు. రచయిత్రి కథల శీర్షికలు విభిన్నంగా ఉన్నాయని పాత్రల పేర్లు వినూత్నంగా ఉన్నాయని అన్నారు. పేర్ల వేనుక వుండే విశేషాలను ఆమె తెలిపారు.సభలో నవ్వులు విరిసాయి.కృతిస్వీకర్త సత్యమిత్ర మాట్లాడుతూ కర్ణాటక సంగీతంలో మంచి ప్రవేశం ఉన్న శైలజామిత్ర సంగీత విద్వాంసురాలవుతుందని తాను తలచానని, కాని మంచి కవయిత్రి రచయిత్రి అయ్యిందని, ఐనా తనకు ఆనందం ,గర్వకారణంగా ఉందని ప్రశంసించారు.కస్తూరి అలివేణి, సరస్వతి కరవది, ,వీణ మునిపల్లి, శ్రీహనిష పాల్గొన్నారు. కథలను విశ్లేషించారు.' శైలజామిత్ర కథల సంకలనం 'వష్టి' దాచుకోవాల్సిన పుస్తకం'అని వక్తలు అభినందించారు.

## ఘనంగా ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995-96

# పూర్వ విద్యార్థుల ఆపూర్వ కలయిక సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అది కార్వాన్ చౌరస్తాలోని అంద్రోని కార్వాన్‌లోగల ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల. ఆ పాఠశాల పరిసరాలు మధ్య తరగతి వర్గాలకు నిలయంగా నిలిచేది. అయితే ఈ అంద్రోని కార్వాన్ ప్రాంతం ఆనాడు ప్రపంచంలోనే ఎంతో పేరుగాంచిన కోహినూర్ వజ్రంకు,అప్పట్లో ఇక్కడి వజ్రాల వ్యాపారులు కోహినూర్ వజ్రానికి పాలిష్ చేసిన ఘనత ఉన్న బస్తీ ప్రాంతంలోనే ఈ ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొనసాగేది. ఏవిధంగా అయితే, ఇక్కడి వజ్రాల వ్యాపారులు ఆనాడు కోహినూర్ వజ్రానికి పాలిష్ చేసినట్లే, ఇక్కడి పాఠశాలలో ఉన్నత చదువులు కొనసాగించిన పూర్వ విద్యార్థులుసైతం తాము సైతం అన్ని రంగాల్లో తమ సత్తాను చాటిచెప్పి,ఏకంగా తమకు ఉన్నత విద్యను బోధించిన గురువులముందు తాము సాధించిన విజయాల గురించి గర్వంగా గురువుల ముందు చెప్పి,గురువుల కన్న కలలను నిజం చేశారు. ప్రతి ఉపాధ్యాయులు తాను బోధించిన విద్యవల్ల,తన శిష్యులు ఉన్నత శిఖరాలను ఆధిష్టించాలనే కోరుకుంటారు. గురువుల కోరికను శిష్యులు తీర్చి,పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టారు. ఆనాడు పెద్దగా మూతిమీద మీసం రాని విద్యార్థులు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక కొంతమేరకు బాగుగా ఉన్నప్పటికి, ప్రభుత్వ పాఠశాలలోనే తమ బిడ్డలను చేర్పించారు. మరికొంద రు విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితులు మరింత చెప్పలేనిదిగా ఉండేది. ఆ విషయం అప్పటి ఉపాధ్యాయులకు తెలియంది కాదు. ఏ ఏ విద్యార్థి,చదువులో ఏలా రాణిస్తాడో, ముఖాలనుచూసి,వారి జాతకాలను చెప్పేవారు. అయితే ఈ పరిసరాలకు చెందిన విద్యార్థులే సరిగ్గా 1995-96 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులే,నేడు "ఇంతింతై వటుడింతై"అనే చందంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన నాటి విద్యార్థులే, పలు రంగాల్లో తమ ప్రతిభను కనబర్చి,అటు తాము చదివిన పాఠశాలకు,తమను కన్న తల్లిదండ్రులకు,విద్యాను నేర్పిన గురువుల పేరు,ప్రతిష్టలను చాటిచెప్పారు. తాము నాడు ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికి, తాముసైతం ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా వారితో సమానంగా అన్ని రంగాల్లో తమ ప్రతిభ ను



కనబర్చి తమ సత్తాను చాటారు. అందులో భాగంగా తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమేగాక,తమకు ఉన్నత జ్ఞానాన్ని,ఉన్నత విద్యను అందించిన అప్పటి ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సబ్జెక్టు టీచర్లను ఏమాత్రం మర్చిపోకుండా ఉండేందుకుగాను 1995-96 బ్యాచ్ పదవ తరగతిలో ఉత్తీర్ణులయిన 46 మంది పూర్వ విద్యార్థులందరు ఒకే త్రాటిమీదకు వచ్చి, ఆనాటి గురువులందరిని ఒకే వేదికమీదకు తీసుకువచ్చి,వారిని సగౌరవంగా,సమర్యాదగా, ఘనంగా సత్కరించి,వారికి పాదాభివందనాలుచేసి, గురువుల రుణాన్ని ఈ విధంగా పూర్వ విద్యార్థులు తీర్చుకున్నారు. ఇదిలా ఉండగా ఆనాడు ఈ పాఠశాలలో చదివిన విద్యార్థినులు పుట్టింట్లో ఉండేవారు, వివాహం అనంతరం సుదూరం లోనున్న మెట్టింట్లో నుంచికూడ నాటి విద్యార్థినులు ప్రత్యేకంగా తమ భర్తలతో,బిడ్డలతోకల్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి రావడం ఎంతో ఆశ్చర్యకరం. ఈ ఆపూర్వ కలయిక ఘట్టం ఆదివారం ఉదయం జియాగూడ బైపాస్ రోడ్డు పటేల్ హోటల్ చౌరస్తాలోగల ఎస్.ఆర్. బఫెట్ హాల్‌లో "ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995-96 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం" కార్యక్రమం ఎంతో ఆనందభరితంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఆనాడు ఒకే తరగతి గదిలో ఉంటూ చదువుకున్న పూర్వ విద్యార్థులంద రిని పూర్వ విద్యార్థుల సమ్మేళనం వీరందరిని కలిపింది. వయస్సు పెరిగిపోయినప్పటికి సరిగ్గా 19 ఏళ్ళ తర్వాత విడిపోయిన ఉపాధ్యాయులు, స్నేహితులందరు ఒక్కసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కలుపడంతో వారిలో చెప్పలేని ఆనందం,సంతోషం,కొందరి కళ్ళనుంచి ఆనంద బాష్పాలు రాలాయి. గతంలో తాము పాఠాలు నేర్పిన విద్యార్థులు,ఇన్ని ఏళ్ళకుకూడా తమను ఏమాత్రం మర్చిపోకుండ తమను గుర్తించుకుని,ప్రత్యేకంగా విద్యార్థులందరుకల్సి తమకు పాఠాలను నేర్పిన సరిగ్గా 19 ఏళ్ళ తర్వాత తమకు పాఠాలు నేర్పిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్‌రావు సార్,ఉపాధ్యాయులు నారాయణ సార్,జ్యోతి మేడం,శ్రీనివాస్‌రెడ్డి సార్,ఉమారాణి మేడంవంటి గురువులందరిని వేదికమీదకు తీసుకువచ్చి, ఆత్మీయంగా శాలువాకప్పి,ఘనంగా సత్కరించి, మెమోంటోలను అందజేసి గురువుల రుణాన్ని ఈ విధంగా పూర్వ విద్యార్థిని,విద్యార్థులు తీర్చుకు న్నారు. ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995-96 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులందరు ఒకే వేదికమీదకు రావడం,అంద రుకల్సి గురువులను ఘనంగా సత్కరించడంవంటి ఘటన అటు గురువుల్లో,ఇటు శిష్యుల్లో జీవితాంతం గుర్తుండిపోతుంది. ఇదే అసలు సిసలైన "గురు-శిష్యుల" ఆత్మీయ అనుబంధం". ఆవును తాము ప్రభుత్వ పాఠశాలలో చదివినాము....ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ఏదిగినాం.... అందుకు తమకు ఆనాటి గురువులు ఎంతో క్రమశిక్షణతో ఆనాడు విద్యను నేర్పించడంతో,నేడు తాముసైతం ఎన్నో రంగాల్లో తమ ప్రతిభను చాటిచెబుతున్నామని,ఇది ముమ్మా టికి గురువుల ప్రధాన ఆశీస్సులే తమను ఈ స్థాయికి తీసుకువచ్చిందని,పోలీస్ నిఘా దిన పత్రిక ఏడిటర్ కేమోజు శ్రీనివాస్‌చారి" ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని,విద్యార్థులు గుంటోజు నగేష్,సుదర్శన్,ఏ. శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్,కేమోజు శ్రీనివాస్,రవీందర్, గోపాల కృష్ణా మూర్తి,శేఖర్, వెంకటేష్,మైకం శ్రీనివాస్, కరణ్, చంద్రశేఖర్,రామకృష్ణ,విద్యావతి,ఉమా,నిర్మల,సుచిత్ర,భాగ్యలక్ష్మి,సావిత్రి తదితరులు కుటుంబ సభ్యులతోకల్సి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు.



సైఫాబాద్, మేజర్‌న్యూస్ : ఉన్నతవిద్య చదువుతున్న విద్యార్థులకు మనుస్మృతి భోదించాలని కేంద్ర మానవ వనరులు శాఖ ఢిల్లీ యూనివర్సిటీ కి వచ్చిన ప్రతిపాదనలను ఢిల్లీ యూనివర్సిటీ వ్యతిరేకించదాన్ని స్వాగతి స్తున్నామని దళిత బహుజన పార్టీ ౹్రా జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృాఎష్ణ స్వరూప్ అన్నారు. ఆదివారం కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ .బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ సిద్ధం చేసిన అమానవీయ మను వాద చట్టాలు ఇండియా రాజ్యాంగానికి వ్యతిరేకమని నిరసన వ్యక్తం చేశారు. చతుర్వర్ణం కుల వ్యవస్థ ను. శ్రమ జీవులను విడదీసే వారి హక్కులను కాలరాసే మనుస్మృాఎతి ని విద్యాలయం. యూనివర్సిటీ ల్లో న్యాయ విద్య లో భోదించమని . బిజెపి మనువాదుల చేస్తున్న విధానాలు పైన పౌర సమాజం తిరుగుబాటుచేయాలని అన్ని స్థాయిల్లోని విద్య లో ఆశాస్త్రీయ. ప్రజా వ్యతిరేక మను సిధాంతాలను అమలు చేయాలని మోడీ సర్కార్ ప్రయత్నం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు. మానవ సమాజానికి. ప్రజాస్వామ్యం. లౌకిక. సమతా రాజ్యాంగ వ్యవస్థ కు మనుస్మృాఎతి వ్యతిరేకం అన్నారు. దేశంలో మెజార్టీ దళిత బహుజన ప్రజల హక్కులను మనుస్మృాఎతి కాలరాస్తుదని.. అందుకే దుర్మార్గమైన ఈ మనుస్మృాఎతి ని ఆనాడే ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ దహనం చేసి ఆర్య వైదిక బ్రాహ్మణ దోపిడీ వర్గంకు సవాల్ విసి రా రని గుర్తు చేసారు. ప్రస్తుత ఈ మనుస్మృాఎతి ని తగుల బెట్టాలని కృాఎష్ణ స్వరూప్ పిలువు ఇచ్చారు. మనుస్మృాఎతి ని అమలు చేయాలనే బిజెపి మోడీ సర్కార్ ను సమాధి చేయకపోతే దళిత బహుజన జాతులకు భవిషత్తు లేదని స్పష్టం చేసారు.

## బీజేఎంసీలో ఆత్మహత్య చేసుకున్న కార్మికుడు కృష్ణ కుటుంబానికి అండగా నిలిచిన ఇండర్ వ్యాలీ కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఇండస్ వ్యాలీలో చెత్త సేకరించే కార్మికుడు కృష్ణ ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుటుంబానికి స్థానికులు అండగా నిలిచారు. అందరూ చేతనైన సాయం చేసేందుకు ముందుకు వచ్చి రూ.51,500 లను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. కృష్ణ ఎంతో చురుగ్గా పని చేసేవాడని గుర్తు చేశారు.కృష్ణ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధకరమని, అతని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని కాలనీవాసులు తెలిపారు.

## కోరని బాలరాజు పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొౌర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 14) : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరని బాలరాజు త్వరగా కోలుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొౌర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కోరని బాలరాజును జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కోరని బాలరాజు నివాసానికి వెళ్లారు. కోరని బాలరాజును ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొౌర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పార్టీలో ఎంతో కీలకంగా పని చేసే కోరని బాలరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. త్వరలోనే తిరిగి పార్టీలో చురుగ్గా పని చేస్తూ ప్రజలందరికీ అందుబాటులోకి వస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్‌పల్లి నరేందర్, ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్‌కుమార్, బీ బ్లాక్ అధ్యక్షులు ఎండీ ఖలీద్, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు పి.సంజయ్ యాదవ్, మైలార్‌దేవ్‌పల్లి అధ్యక్షులు ఎన్.ధనుంజయ, శాస్త్రీపురం డివిజన్ అధ్యక్షులు తాజ్ ఉద్దీన్, సల్మాన్‌నగర్ డివిజన్ అధ్యక్షులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 14): మధుర స్మృతులు అలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు...ఆ పూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. కందుకూరు మండలం తిమ్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు ఆదివారం కందుకూరు మండల కేంద్రంలోని ఓ రిస్టార్ట్సలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు పలకిరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కొంత మంది విద్యార్థులు ఒకరికొకరు గుర్తు పట్టలేక అలాగే ఉండి పోయి కొన్ని క్షణాల అనంతరం గుర్తుకు వచ్చిన తర్వాత ఆలింగనం చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరిచారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, రవీందర్, గోవర్ధన్, ఈ.కృష్ణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రాజిరెడ్డి,ఏ. కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవురుపల్లి – నల్లవారిపల్లి బిటిరోడ్డు అంతేసంగతులా..!

- గత యేడాది రూ.కోటి నిధులతో బిటి నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన అప్పటి ఎమ్మెల్యే
- యేడాది గడుస్తున్నా బిటికి నోచుకోక గోతులమయంగా మారిన రోడ్డుపై స్థానికుల అవస్థలు
- వెంటనే బిటి నిర్మాణ ం పూర్తిచేసి ఇబ్బందులు తీర్చాలంటున్న వాహనదారులు, గ్రామస్థులు



బిటి లేక వర్షాలకు గోతులమయంగా మారిన నల్లవారిపల్లి మట్టిరోడ్డు



గత యేడాది బిటి రోడ్డుకు నిర్మాణానికి చేసిన శంఖుస్థాపన శిలాఫలకం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 14): మాడ్గుల మండలం అవురుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి నల్లవారిపల్లి గ్రామం వరకు అదే విధంగా నల్లవారిపల్లి నుండి ఆర్ అండ్‌బి రోడ్డు పోచమ్మ దేవాలయ సమీపం వరకు గోతులమయంగా మారిన మట్టిరోడ్డుపై స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమ గ్రామానికి బిటి రోడ్డు నిర్మించి ఇబ్బందులు తీర్చాలని యేండ్ల కాలంగా గ్రామస్థులు, వాహనదారులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా గత యేడాది జూలై 5న అవురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆర్ అండ్‌బి రోడ్డు నుండి నల్లవారిపల్లి గ్రామం వరకు ఒక కోటి రూపాయల నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధులతో బిటి రోడ్డు నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ శంఖుస్థాపన గావించారు. యేడాది గడుస్తున్నా నేటికి బిటి రోడ్డు నిర్మాణం చేపట్టకపోగా ఈ రోడ్డుపై ఉన్న గోతులలో రాకపోకలకు వీలుగా కనీసం మొర్రంమట్టిని సైతం పోయించిన దాఖలు లేవని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. కాగా గోతులమయంగా మారిన ఈ రోడ్డుపై నడుపుతున్న మహేశ్వరం ఆర్టీసి డిపో బస్సులు గత యేడాది వర్షాలతో బురదమయంగా మారడంతో బస్సులను నిలిపివేయడంతో రోజులతరబడి గ్రామస్థులకు ఆటోలు, ద్విచక్ర వాహనాలే దిక్కయ్యాయి. అంతేగాకుండ వేసవి ఎండలతో ఈ మట్టిరోడ్డుపై వాహనాల రాకపోకల సమయంలో దట్టమైన దుమ్ము విపరీతంగా రావడంతో బస్సుల్లో ప్రయాణించేవారు సైతం ముఖాలను బట్టలతో దాచిపెట్టుకొని, ఊపిరిబిగబట్టి వెళ్ళాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అంతేగాకుండ నల్లవారిపల్లి నుండి పోచమ్మ దేవాలయం సమీపంలోని ఆర్ అండ్‌బి రోడ్డుకు చేరుకునేందుకు ఈ రహదారిలో ఇరువైపులా కంపచెట్లు ప్రమాదకరంగా మారి తరుచూ ఆర్టీసి బస్సుల్లోని ప్రయాణీకులు, రాత్రిపూట ద్విచక్రవాహనదారులు గాయాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అవురుపల్లి నుండి నల్లవారిపల్లి వరకు, అదేవిధంగా నల్లవారిపల్లి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు వెంటనే బిటి నిర్మించి ఇబ్బందులు తీర్చేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవచూపాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు.

## వెంటనే బిటి నిర్మించి ఇబ్బందులు తీర్చాలి



అవురుపల్లి నుండి మా నల్లవారిపల్లి గ్రామం మీదుగా పోచమ్మ దేవాలయ సమీపం వరకు బిటిరోడ్డు లేక యేండ్ల కాలంగా ఇబ్బందులు పడుతున్నాం. ప్రస్తుతమున్న మట్టిరోడ్డు వాహనాల రాకపోకలతో పూర్తిగా గోతులు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్ళేవారితో పాటు నిత్యం ఈ రహదారిలో పాఠశాలలకు వెళ్ళే చిన్నారులు మట్టిరోడ్డుపై గోతులతో అవస్థలు పడుతున్నారు. తమ గ్రామానికి బిటిరోడ్డు నిర్మించాలని గత కొన్ని సంవత్సరాలుగా మండల ప్రజాప్రతినిధులు, అధికారులను విన్నపాలు చేసినప్పటికి ఎవరు పట్టించుకోలేదు. గత యేడాది అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆదర బాదరగా బిటిరోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసినప్పటికి నేటికి పనులు ప్రారంభించలేదు. కల్వకుర్తి ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నల్లవారిపల్లి గ్రామానికి ఇరువైపులా బిటిరోడ్డు నిర్మించేలా చొరవచూపాలి.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బిటిరోడ్డుకు రూ. కోటి మంజూరు

రుద్రాక్ష పార్వతమ్మ – మాజీ సర్పంచ్, నల్లవారిపల్లి



అవురుపల్లి నుండి నల్లవారిపల్లి గ్రామం మీదుగా పోచమ్మ దేవాలయ సమీపం వరకు ప్రస్తుతమున్న మట్టిరోడ్డును బిటిగా మార్చాలని అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన నియోజకవర్గ ప్రత్యేక నిధుల నుండి కోటి రూపాయలు మంజూరుగావించి బిటిరోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అప్పటినుండి బిటి రోడ్డు నిర్మాణానికై అధికారులను పలుమార్లు కోరుతున్నా నేటికి బిటి ప్రారంభించడం లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ గ్రామస్థుల ఇబ్బందులు గుర్తించి వెంటనే బిటి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి.



## బిటిరోడ్డుకు టెండరింగ్ ప్రక్రియ ముగిసింది

సూర్యవంశీ, పి.ఆర్. ఏఇఇ – మాడ్గుల

అవురుపల్లి– నల్లవారిపల్లి బిటిరోడ్డుకు సంబంధించి ఇప్పటికే టెండరింగ్ ప్రక్రియ ముగిసింది. ఈ బిటి నిర్మాణానికి సంబంధిత కాంట్రాక్టర్ చేసుకున్న ఒప్పంద కాలపరిమితిలో రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయడం జరుగుతుంది.

## ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 14): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను ఆదివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి కార్యకర్తలు, ప్రజలకు పంచిపెట్టారు. అదే విధంగా హైద్రాబాద్ జూబ్లిహిల్స్‌లోని ఎం.పి నివాసంలో డాక్టర్ మల్లు రవిని కలిసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు తెలిపారు. ఆమనగల్లులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఏ ఖలీల్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దావ ధనుంజయ, కాంగ్రెస్ నాయకులు కృష్ణనాయక్, వస్పుల శ్రీశైలం, అలీమ్, సురేష్ నాయక్, ఫరీద్, అబ్దుల్ ఖాదర్, నాజర్, మహేష్, ఎంగలి ప్రసాద్, ఖాదర్‌ఖాద్రి, శేఖర్‌గౌడ్, శీనునాయక్, జలాల్, రఫీ, శివ, కరీం, రహీం, తోట శీను, వెంకటేష్, కొండల్ రెడ్డి, సురేష్ నాయక్, శీను, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘానికి కుర్చీలు బహూకరణ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 14) : షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహేశ్ వర్మ, తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ బ్రదర్స్ కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘానికి కుర్చీలు, రెడ్ కార్పేట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంగ వెంకటేశ్, గౌరవ అధ్యక్షులు అంచ రాములు ముదిరాజ్, అందె పైలయ్య ముదిరాజ్, కొండ యాదయ్య ముదిరాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా గ్రామంలోని ముదిరాజ్ సంఘానికి కుర్చీలు, రెడ్ కార్పేట్ అంధజేయడం జరిగింది. అనంతరం శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల అభ్యున్నతికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా ముదిరాజులు ఐక్యమత్యంతో ముందుకు సాగడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ పూజారి ముదిరాజ్, కుడుముల బాల్‌రాజ్ ముదిరాజ్, అంజయ్య ముదిరాజ్, మంగ అశోక్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు అనసూయ ముదిరాజ్, కేశంపేట మండల ముదిరాజ్ సంఘం నాయకులు, కొండారెడ్డి పల్లి గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలకుర్ల లక్ష్మీపతి గౌడ్ డిమాండ్



యాచారం మేజర్ న్యూస్ (జులై 14): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు 2 లక్షల రుణమాఫీ వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలకూర్ల లక్ష్మీపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీ ప్రభుత్వమే చెల్లిస్తుందని బ్యాంకర్లకు హామీ పత్రం రాసి ఇవ్వాలని అన్నారు. రైతులులోన్లు తీసుకొని వడ్డీ పెరుగుతుందని అన్నారు. పంట మద్దతు ధరపై 500 బోనస్ ఇస్తానన్న మాట ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఎకరానికి 15 వేలు చొప్పున పెట్టుబడి సాయంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు అందించాలని కోరారు. ఇప్పటికే కరెంటు సమయానికి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో సంవత్సరానికి రెండుసార్లు రైతుబంధు, కరెంటు, రైతు బీమా పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చెప్పిన వాగ్దానాలన్నీ అమలు చేయాలన్నారు. లేనియెడల రైతులతో, ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 14): ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలకు చెందిన 1989–90 ఎస్సెస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక భవానీ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులంతా హాజరై తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కండె హరిప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, కండె రమేష్, కోట నర్సింహ్మ, శశికిరణ్, మౌనిక, రేవతి, వాణి, గీత, జ్యోతి, రామేశ్వరమ్మ, సద్గుణ, మంజుల, శోభ, అరుణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను కలిసిన జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి కాలనీలో కమ్యూనిటీ హాల్, పార్క్ , ప్లే గ్రౌండ్, చెర్ల ఎల్లమ్మ దేవాలయానికి రోడ్డు ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఎంతో అభివృఎద్ధి చేశామని అన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు వంటి అభివృఎద్ధి పనులను చేపట్టామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే పరిష్కరించి మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆస్కాని మారుతి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, కార్యవర్గ సభ్యులు జగదీష్, వెంకట్, లింగస్వామి, సత్యనారాయణ, కృఎష్ణారావు, శ్రీనివాస్, మారుతి కుమార్, నరేంద్ర చారి, సుధాకర్ రెడ్డి, రాము యాదవ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్జీమండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ 50 వ వార్షిక బోనాల స్వర్ణోత్సవాలు



హైదరాబాద్ మేజర్ న్యూస్: శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు గత 50 సంవత్సరాలుగా సబ్జీమండి గంగపుత్ర సంఘం మరియు గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం 50 వ వార్షిక బోనాల స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఘనంగా అమ్మవారికి తొట్టెలా మరియు బోనం సమర్పించారు న్యూ గంగానగర్లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం నుండి అమ్మవారికి భారీ తొట్టెల ప్రారంభమై సబ్జీమండి లోని మాత మహంకాళి దేవాలయం చేరుకుని అక్కడినుండి అమ్మవారికి బోనం మరియు తొట్టెల భారీ ఊరేగింపుగా పోతరాజుల విన్యాసాలు మరియు ప్రత్యేక వేషధారణలతో అసంఖ్యాక భక్తజన సందోహాలతో శ్రీశ్రీశ్రీ గోల్కొండ ఎల్లమ్మ వారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి తొట్టెలా మరియు బోనం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఆనందేశి విజయ్ కిషోర్ ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణుబాబు శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లె వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి గుడుమని చంద్రకాంత్ ముఖ్య అతిధులు భారతీయ జనతా పార్టీ కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి , ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ గంగపుత్ర గంగపుత్ర సంఘం ప్రణాధికారులు మరియు శ్రీ శ్రీ నల్ల పోచమ్మ మరియు మాత మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మనిషికి సన్మార్గాన్ని తెలియజేస్తూ ధర్మమార్గాన్ని ఎలా అనుసరించాలో తెలియజేసిన గొప్ప గురువు శ్రీకృష్ణుడు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మనిషికి సన్మార్గాన్ని తెలియజేస్తూ ధర్మమార్గాన్ని ఎలా అనుసరించాలో తెలియజేసిన గొప్ప గురువు శ్రీకృఎష్ణుడు అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ జై దీపిక ఎస్టేట్స్ నందు నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ శ్రీకృఎష్ణ పరమాత్ముడు భగవద్గీత ద్వారా మనిషికి సన్మార్గాన్ని తెలియజేస్తూ ధర్మమార్గాన్ని ఎలా అనుసరించాలో తెలియజేసిన గొప్ప గురువు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కర్టూరి, కార్యదర్శి సతీష్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో ఆపరేటివ్

# హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ఐదు దశాబ్దాల వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని వేదిక గార్డెన్స్ నందు ఆదివారం హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సొసైటీ డైరెక్టర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ దేశ ప్రగతిలో హెచ్ఎంటి కంపెనీ, ఉద్యోగులు చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఇక్కడ ఉన్న మిషనరీ టూల్స్ తో దేశంలోని ఎటువంటి రంగానికైనా ప్రత్యేక యంత్రాలను తయారు చేసే సామర్థ్యం ఈ కంపెనీ సొంతమన్నారు. ఇటువంటి ప్రఖ్యాత కంపెనీలో తమ సేవలను అందించిన డైరెక్టర్లను సన్మానించడం చాలా మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు రాజబాబు, ఉపాధ్యక్షులు టివి. సత్యనారాయణ, కోశాధికారి వికాస్, కార్యదర్శి ఓ. పందరి, డైరెక్టర్లు తులసీదాస్, శ్రీశైలం, అనంతరాములు, కళావతి, విజయలక్ష్మి, ఏ. శ్రీశైలం, కో ఆప్షన్ సభ్యులు ఈ. శ్రీశైలం, జి. సత్యనారాయణ, ఆర్. మురళి, ఎం. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సీఎన్ రెడ్డి



రహమత్ నగర్. మేజర్ న్యూస్... రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఎజెండా అభివృద్ధి సమానంగా ప్రజల సంక్షేమమే అని ఉద్ఘాటించారు రహమాత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి. డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కు చెందిన ఖాజా మొయినుద్దీన్ అని యువకునికి మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన లక్ష రూపాయలు విలువ గల ఎల్ఓసి లెటర్ ను సిఎన్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా సి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ పాలన పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తిన వ్యతిరేక ప్రచారాల కు సమాధానంగా సంక్షేమ పథకాలను ఆచరణలో చేసి చూపిస్తుంది అని పేర్కొన్నారు. రహమత్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ కూన మహాలక్ష్మి నగర్ నందు ఆదివారం నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ శక్తికి స్వరూపం అమ్మవారు అని, అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు జీవించాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు హజ్రత్ అలీ, అజం, మహేందర్, బ్రహ్మానంద చారి, నాని, ప్రభాకర్, దాసు, విఠల్, మనోజ్, మజ్జి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. కాప్రా సర్కిల్ మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ తిరుమలనగర్ కాలనీలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు, శ్రీనివాస రావు, మురళీకృష్ణ, రంగసాయి, చారి, కరుణాకర్, గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలరాజు, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.